4. ఈ వత్సరంబున – నెవ్వరు మాలోన – పోవుదు రిలను విడిచి = దేవ వారలు భువిని వదలి – పోవు కాలమునందుఁ దిన్నని – త్రోవలో వారలను సుఖముగఁ – బ్రోవఁ దొడ్కొని పోవు మయ్య ॥కొనుము॥

5. మమ్మును విశ్వాస – మార్గమందున దోడ – నిమ్ముగఁ గొని పోవుచు = నమ్ము నీ ప్రియ సేవకుల బృం – దమ్మునకు సిద్ధంబులగు మకు– టమ్ములను మే మొందుటకు వే – గమ్ముగాఁ బాత్రులను జేసి ॥కొనుము॥

6. శోధనల యందున – బాధల యందున – నోదార్పు మా కొసఁగుము = శోధనలచే మాకు మరియును – శుద్ధమగు హృదయంబు లిచ్చుచు – శోధనల్ ఫలియింపఁ జేయుము – బాధకమ్ములు గాక యుండఁ ॥కొనుము॥

7. ఈ లోక దుఃఖము – లెల్ల నేగిన పిదప – నీ లోకమును జేరఁగఁ = పాలుమాలక మేము మామా – పరుగు నెత్తఁగు సాయ మిమ్మో – యేలికా నీ కరములను మ – మ్మెపుడు గొని నడువంగ నేర్పు ॥కొనుము॥

8. దురితంబు లెల్లను – గరుణచేఁ గడిగి నీ – పరమందు మము జేర్పుము = నిరతమును మే మచట నీ కృప – విరివి నెంతయు బొగడుచును మా – కరములను బంగారు వీణెలు – వెరవుగాఁ గొని మీటుచుందుము ॥కొనుము॥

– మాధవభక్తుల దావీదు

## 449 *Have Thine own Way Lord*

1. నీ చిత్తం బేను – నీ చిత్తంబే
నేను మట్టిని – ఓ కుమ్మరీ!
నీ కోర్కెదీర – నన్ దీర్చుమా
నీకు లొంగెదన్ – ఓ ప్రభువా ॥

2. నీ మార్గంబేను – నీ మార్గంబే
నేడు నన్ను ప–రిశోధించు
శుద్ధిజేయుమో – యేసూ నన్ను
నీ సన్నిధిలో – మోకరింతున్ ॥

3. నీ కోర్కె యేసు – నీ కోర్కెయే
నే గాయంబొంది – అలసితిన్
బాగుచేయు నన్ – ముట్టిప్రభో
నీకే సమస్త – శక్తి నొప్పున్ ॥

4. నీ యిష్టంబేను – నీ యిష్టంబే
నీ యాత్మతోడ –నన్ నింపుమా
నాయందెల్లరు – క్రీస్తున్జూడన్
నీ యాధీనంబు – నన్నుంచుకో

5. అప్పుడు నేను – నీ రీతిగాన్
తప్పకజేతు – నో ప్రభువా
ఇప్పుడే నీదు – సేవ జేయున్
అప్పగింతు నా – సమస్తంబు ॥

– ఎ.ఎ. పొల్లార్

అను : ఎం.జే.రామాంజులు



## 450 *Take my life, and let it be*

1. నాదు ప్రాణ మోప్రభో,
నేను నీకర్పింతును.
నాదు చేతు లెప్పుడు
నీదు సేవఁ జేయనీ
నాదు కాళ్లు లెస్సగా
నీదు త్రోవఁ బోవనీ
నాదు స్వర మెన్నఁడు
నీదు స్తుతిఁ బాడనీ

2. నాదు నోరు నిత్యము
నీదు బోధఁ బల్క నీ
నాదు సొమ్ము సొత్తులు
నీకు నిత్తు నెప్పుడు
నాదు కాల మంతయు
నిన్ను ఁ బ్రస్తుతింపనీ
బుద్ధి పూర్వకంబు
నిన్ను నేను కొల్వనీ.

3. సొంత మేలుఁ గోరక
నీదు కీర్తిఁ గోరుదు
నాదు నంతరంగము
స్వీకరించి యేలుము
నాదు నిండు ప్రేమను
నీకర్పింతు నెప్పుడు
నన్ను నీదు సొత్తుగా
నీ వంగీకరించుము.

– ఫ్రాన్సెస్ రిడ్లీ హావగ్గల్

అను : జాన్ అబెర్లీ

## 451 నీ చిత్తమే సిద్ధించు ప్రభూ

రా –శంకరాభరణం తా–ఆది

1. సర్వచిత్తంబు నీదేనయ్యా – స్వరూపమిచ్చు కుమ్మరివే = సారెపై నున్న మంటినయ్యా – సరియైన పాత్రన్ జేయుమయ్యా – సర్వేశ్వరా నేరిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ॥సర్వ॥

2. ప్రభూ! సిద్ధించు నీ చిత్తమే – ప్రార్థించుచుంటి నీ సన్నిధి = పరికింపు నన్నీదివసంబున – పరిశుభ్రమైన హిమముకన్న –పరిశుద్ధున్ జేసి పాలింపుమా – పాపంబుబోవ నను గడుగుమా ॥సర్వ॥

3. నీ చిత్తమే సిద్ధించు ప్రభూ – నిన్నే ప్రార్థింతు నా రక్షకా = నీచమౌ గాయముల చేతను – నిత్యంబు కృంగి అలసియుండ –నిజమైన సర్వశక్తుండవే – నీ చేతబట్టినన్ రక్షింపుమా ॥సర్వ॥

4. ఆత్మస్వరూప నీ చిత్తమే – అనిశంబు చెల్లు ఇహపరమున = అధికంబుగా నన్నీ యాత్మతో –ఆవరింపుమో నా రక్షకా – అందరూ నాలో క్రీస్తుని జూడ – ఆత్మతో నన్ను నింపుము దేవా ॥సర్వ॥

– ఎ.చార్లెస్ కిన్సింగర్